క్లుప్తంగా

వైభవంగా సంగమేశ్వరుడి కల్యాణం



సంగం: సంగంలో కొలువైన కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పరిమళ పుష్పాలతో అలకరించి మండపంపై కొలువుదీర్చారు. వేదపండితులు కల్యాణ ఘట్టాన్ని కమనీయంగా జరిపించారు. చైర్మన్ రవీంద్రబాబు, అర్చకులు గోపాలకృష్ణమూర్తి, అర్చకులు రఘుస్వామి, నాగేంద్ర, సాయి స్వామి పాల్గొన్నారు.

జనసేనకు గుడ్‌బై



వైఎస్సార్‌సీపీలో చేరిన ఖాసింపీరా

వరికుంటపాడు: మండలంలోని తోటలచెరువు పల్లెకి చెందిన జనసేన నేత ఖాసింపీరా మాజీ ఏఎంసీ చైర్మన్ అలిఅహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి ఎర్రా ఓబయ్య ఆధ్వర్యంలో ఆదివారం దుత్తలూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మేకపాటి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఖాసింపీరా మాట్లాడుతూ మేకపాటిని గెలిపించుకునేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీనివాసులు, ఎం.తిరుపతి నాయుడు, స్థానికులు సయ్యద్ షాదీక్, త్రోవగుంట్ల బాషా, షేక్ రబ్బానీ, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నేతలు

కావలి: పట్టణంలోని 12వ వార్డుకు చెందిన టీడీపీ నేతలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు చేవూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నా యకులు చేవూరు మస్తాన్, చేవూరు రవీంద్ర, గౌడపేరు రమేష్, గౌడపేరు పవన్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన సతీమణి ఆదిలక్ష్మి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించడానికి కృషి చేస్తామని చెప్పారు. పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అక్కలగుంట మాల్యాద్రి, కుందుర్తి కామయ్య పాల్గొన్నారు.

20 కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో రాజగోపాల్‌రెడ్డి

దుత్తలూరు: మండలంలోని తురకపల్లికి చెందిన ఇరవై కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. తురకపల్లిలో విజయ సంకల్పయాత్రలో గ్రామానికి చెందిన కుంజి ఈశ్వర్, వల్లెపు రాజా, పల్లాపు నరసింహ, మల్లి ఆనంద్, దేవండ్ల శీనయ్య, కుంజి వెంకటేష్, దేవండ్ల వెంగయ్య, పల్లాపు రామయ్య, నల్లి వెంకట్రామయ్యతో పాటు మరి కొన్ని కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి రాజగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, తదితరులున్నారు.

కావ్య ఇచ్చే కూలీ కోసం కారు కూతలా?

కావలి: కావ్య ఇచ్చే కూలీ కోసం కారు కూతలు కూస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ పట్టణ నేతలు గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వరెడ్డి, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, షేక్ షాహుల్ హమీద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు దుయ్యబట్టారు. కావలి నియోజకవర్గంలో రూ.2,500 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికు దక్కిందన్నారు. కుట్రలకు కేరాఫ్ అయిన బీజేపీ నేత భరత్‌కుమార్ కావలి మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన చైర్మన్ పదవిని దక్కకుండా నీచ రాజకీయాలు చేశాడని విమర్శించారు. రూ.90 కోట్లతో అమృత్ పథకం మంజూరు చేస్తే, ఆ నిధులు మెక్కేసి పనులు ఎక్కడిక్కడ వదిలేశారన్నారు. అమృత్ పథకం కోసం మున్సిపాలిటీ ప్రతి నెలా రూ.36 లక్షలు వడ్డీల కోసం బ్యాంకులకు చెల్లిస్తుందని చెప్పారు. సిమెంట్ రోడ్లు మీద సిమెంట్ రోడ్లు వేసి నిధులను లూటీ చేసిన చరిత్ర టీడీపీదని అన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రూ.40 కోట్లు ఒక్క గడప గడపకు మన ప్రభుత్వం పథకం ద్వారా మున్సిపాలిటీకి మంజూరు చేయించారన్నారు. ఎమ్మెల్యేను దూషించి పబ్బం గడుపు కోవాలనుకునే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

భగ్గుమన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సీఎం వైఎస్ జగన్‌పై దాడి పిరికి పంద చర్య

- చంద్రబాబు హత్యారాజకీయాలపై నిరసలు
- కొవ్వొత్తులతో ర్యాలీలు, బాబు దిష్టిబొమ్మ దహనం

ప్రజాక్షేత్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక చంద్రబాబు హత్యా రాజకీయాలు చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. హత్యారాజకీయాల్లో ఆది నుంచి చంద్రబాబుది అందెవేసిన చేయి అని విమర్శించారు. వంగవీటి రంగా, మల్లెల బాబ్జి, ఎన్‌కౌంటర్ పత్రిక ఎడిటర్ పింగళి దశరథరామ్, ఎలిమినేటి మాధవరెడ్డి, జీఎంసీ బాలయోగి హత్యలు, మరణాల వెనుక చంద్రబాబే ఉన్నారంటూ గుర్తు చేశారు. చంద్రబాబు హత్యారాజకీయాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు తెలిపారు. కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించారు. బాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం వైఎస్ జగన్‌పై దాడి పిరికి పంద చర్యలంటూ నినాదాలు చేశారు. సీఎంపై దాడి జరిగితే చంద్రబాబు, ఆయన కొడుకు, ప్రతిపక్ష పార్టీల నేతలు చులకనగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సిగ్గు చేటన్నారు. సీఎంపై దాడికి పాల్పడింది చంద్రబాబే అని అందరూ నమ్ముతుండడంతో తనపై రాళ్ల డ్రామా వేస్తున్నాడని మండి పడ్డారు.

ఉదయగిరి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి నిరసనగా స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం రాత్రి ఉదయగిరి బస్టాండ్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి, నేతలు వినయ్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, గడియాల్బి ఎస్థాని, ముర్తుజాహుస్సేన్, ఉప్పుటూరి శ్రీను, షంషీర్, తదితరులున్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

చేజర్ల: బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాళ్లతో దాడి చేయడం పిరికి పందల చర్య అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం చేజర్లలో ప్రతిపక్ష నేత చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి, ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిని ఎదుర్కొనలేక ఇలాంటి దురాఘాతాలకు పాల్పడడం హేయం అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత కోటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి పిరికి పందల చర్య

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యా త్రపై రాళ్ల దాడి చేయడం పిరికి పందల చర్య అని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల మన్ననలు పొందలేక ప్రతిపక్ష పార్టీ అనేక దశ్చర్యలకు పాల్పడుతుందన్నారు.

నల్లబ్యాడ్జిలతో నిరసన

మర్రిపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ మండల వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జిలతో ఆదివారం నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి బస్సు యాత్రకు ప్రజలు అధికంగా తరలిరావడం చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఈ దాడికి పూనుకున్నారని విమర్శించారు. ఒక్కడిపై ముగ్గురు యుద్ధం చేస్తున్నారని, ఒక్కడిని ఎదుర్కోలేకే ఈ కుతంత్రాలకు పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, చంద్రా నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయం



ఉదయగిరి: పంచాయతీ బస్టాండ్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

అనుమసముద్రంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం పిరికిపంద చర్య అని ఏఎస్‌పేట ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, నాయకుడు బోయళ్ల చెంచురెడ్డి అన్నారు. ఆదివారం శ్రీకొలనులో వారు మాట్లాడుతూ బస్సు యాత్రకు వస్తున్న ప్రజాస్పందన చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయ నాయకులు కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే రాళ్లదాడికి పాల్పడుతున్నారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక ముఖ్యమంత్రిపై దాడి జరగడంపై ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకోవాలని తెలిపారు.

రాజకీయంగా ఎదుర్కొనలేక రాళ్ల దాడి

సంగం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా ఎదుర్కొనలేకనే రాళ్ల దాడి చేసి, ఎలాగైనా అంతమొందించాలనే పన్నాగం పన్నారని మండలంలోని వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ కంటిబత్తిన రఘునాథ్‌రెడ్డి విమర్శించారు. బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ ఆదివారం సాయంత్రం సంగంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నేతలు రాళ్ల దాడిపై అనుచితంగా మాట్లాడడం సముచితంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచపూటి రమేష్, అనుమాలశెట్టి రామారావు, దుగ్గి అనిల్, యువజన విభాగం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్లు, జహంగీర్, బుజ్జయ్య తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌పై దాడి చంద్రబాబు పనే

కావలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి ముమ్మాటికీ చంద్రబాబు పనే వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. కావలిలోని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, నెల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, షేక్ షాహుల్ హమీద్ తదితరులు మాట్లాడుతూ సీఎంపై ముందస్తు ప్లాన్ ప్రకారమే దాడి జరిగిందన్నారు. దాడి చేసిన వెంటనే బాబు మార్క్ రాజకీయం మొదలు పెట్టాడని చెప్పారు. ముఖ్యమంత్రి జగనన్నకు వస్తున్న ఆదరణ చూడలేకే చంద్రబాబు దాడులు చేయించారు.

సీఎంపై దాడి హేయమైన చర్య

వరికుంటపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్న చర్య హేయమని, మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ ప్రజాస్పందన చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్ర పూరితంగా సీఎం జగనన్నపై రాళ్లతో దాడి చేశాయని ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలి అహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు తీవ్రంగా దాడిని ఖండించారు. ఆదివారం వరికుంటపాడు జాతీయ రహదారిపై జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా నల్లరిబ్బన్లు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, జేసీఎస్ కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఎర్రాఓబయ్య, నాయకులు ఎం.తిరుపతినాయుడు, బి.మురళీ, డి.చెన్నారాయుడు, మల్లికార్జున, ఎం.చెన్నకేశవులు, బి.రాజేంద్రప్రసాద్, జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పచ్చమూకలు దాడి చేయడం అమానుషమైన చర్యని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటంరవీంద్రారెడ్డి తెలిపారు. సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ నాయకులు ఆదివారం నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మేమంతా సిద్ధం సభల్లో ప్రజల్లో వస్తున్న జనాదరణను చూసి చంద్రబాబు ఇలాంటి నీచ రాజకీయాలకు, కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరూన్నీ, స్థానిక నాయకులు కొండారెడ్డి, జనార్దన్ రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, చలమారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మహేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఇర్మియ, ఖాజామెయినుద్దీన్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేజర్ల: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం



సంగం: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కావలి: విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు



కలిగిరిలో సీఎం జగన్‌పై దాడికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎంపై దాడి చంద్రబాబు నేర చరిత్రకు పరాకాష్ట

- మన్నెమాల సుకుమార్‌రెడ్డి

కావలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం గర్హనీయమని, చంద్రబాబు కుహనా రాజకీయాలు, నేరపూరిత చర్యలకు ప్రేరేపిత ప్రసంగాలకు పరాకాష్ట అని కావలి వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, కందుకూరు పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో అపూ ర్వ ఆదరాభిమానాలు చూపుతున్నారన్నారు. దీంతో ఎన్నికల్లో తన ఓటమి ఖాయమని నిర్ధారించుకున్న చంద్రబాబు ఏకంగా సీఎంను అంతమొందిచేందుకు కుట్రలు పన్నుతున్నాడని ఆరోపించారు. విజయవాడలో వంగవీటి మోహన రంగాను దారుణంగా హత్య చేయించిన కిరాతక చరిత్ర ఉన్న చంద్రబాబు, అదే విజయవాడలో జగనన్నపై కూడా కుట్రలు చేస్తున్నాడని గుర్తు చేశారు. ఎవరు కుట్రదారులు, ఎవరు హింసకు వ్యతిరేకులు అనేది ప్రజలు అన్నీ గమనిస్తుంటారని చెప్పారు.

ఆపద్బాంధవుడు జగనన్న

- టీడీపీకి గుడ్‌బై చెప్పిన 200 మత్స్యకార కుటుంబాలు
- ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక

కావలి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారుల పాలిట ఆపద్బాంధవుడు అని పలువురు మత్స్యకారులు అన్నారు. తీరం ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసి మత్స్యకారుల జీవితాల్లో అభివృద్ధికి బీజాలు వేశారన్నారు. ఎంతో కాలం టీడీపీకి ఊడిగం చేసినా మత్స్యకారుల ప్రయోజనాలకు ఏనాడు పాటు పడలేదన్నారు. అందుకే టీడీపీకి గుడ్ చెప్పి మూకుమ్మడిగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామని మండలంలోని అన్నగారిపాళెం పంచాయతీ వెంకటేశ్వరపురం మత్స్యకారులు ప్రకటించారు. కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించుకోవాలని మత్స్యకారులు నిర్ణయించారు. గ్రామానికి చెందిన కోడూరు రామచంద్రయ్య, బత్తిని తాతయ్య, వాయిల పాపారావు ఆధ్వర్యంలో టీడీపీ మద్దతురాలు 200 కుటుంబాలు పార్టీలో చేరడానికి ఉత్సాహం చూపడంతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు ముఖ్యమంత్రి జగన్‌హన్‌రెడ్డి వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకం కింద ఒక్కో లబ్ధిదారుడి ఖాతాలో ప్రతి ఏటా రూ. 10 వేల చొప్పున జమ చేస్తున్నారన్నారు. ఒక్క కావలి నియోజకవర్గంలోనే ఏటా 12,000 మందికి ఆర్థిక సహాయం అందించారన్నారు. ఫిషింగ్ హార్బర్‌తో మత్స్యకారుల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులకు పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

హామీలతో మోసగించిన దొంగల కూటమి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి : గతంలో 650 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ఎగ్గొట్టి మోసగించిన దొంగల కూటమి మరోసారి చంద్రబాబు నేతృత్వంలో ప్రజలను మోసం చేయడానికి వస్తుందని, జాగ్రత్తగా ఉండాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి సభలను చూస్తే వాళ్లు ఒకరికొకరు జెండాలు మార్చుకోవడం గుర్తులు మార్చుకుంటూ ఉండడాన్ని చూస్తే ప్రజలకు ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అప్పట్లో అలీబాబా అర డజను దొంగలుంటే, ఇప్పుడు 650 హామీల్ని ఎగ్గొట్టిన బాబు దొంగల కూటమి కనిపిస్తుందన్నారు. చంద్రబాబు మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కూటమిలోని పార్టీలకు గానీ, నేతలకు ప్రజల్లో నమ్మకం లేదన్నారు. కూటమి తరపున ఎన్ని హామీలిచ్చినా వాటిని నెరవేర్చే కూటమి కాదని ప్రజలు నిర్ణయానికొచ్చారని, రేపు జరిగే ఎన్నికల్లో కూటమి ఓటమితో అట్టర్ ఫ్లాప్ అని తేలుతోందని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన వలంటీర్, సచివాలయ వ్యవస్థను చంద్రబాబు కొనసాగిస్తామంటున్నాడని, పింఛన్లు కూడా జగనన్న ప్రభుత్వం మాదిరిగానే ఇంటికి తీసుకొచ్చి ఇస్తానంటూ హామీనిస్తున్నాడని చెప్పారు. ఈ విషయంలో ప్రజలంతా నువ్వు చేస్తానన్న ప్రతి పని గడిచిన ఐదేళ్లల్లో జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపారని, మరి, నువ్వింకా కొత్తగా చేసేదేముందని చంద్రబాబును ప్రశ్నిస్తున్నారన్నారు. గతంలో ఆయా వ్యవస్థలపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి నోటికొచ్చిందల్లా మాట్లాడారని, నేడు వాటి ఫలాలు క్షేత్రస్థాయిలో చూసిన ప్రజలు మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలంతా ఇప్పటికే డిసైడ్ అయ్యారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు, నాయకులు అనీల్‌రెడ్డి, మహేష్ నాయుడు, హరికిషోర్‌రెడ్డి, ఆదిశేషయ్య, సుశీల, చెన్ను ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దగదర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అణగారిన వర్గాల గొంతుక అంబేడ్కర్



చెన్నూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ఆత్మకూరులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారతదేశపు గొప్ప పుత్రుడని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలం చెన్నూరులో అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, నాయకులు అనీల్‌రెడ్డి, మహేష్ నాయుడు, హరి కిషోర్ రెడ్డి,ఆదిశేషయ్య, సుశీల, చెన్ను ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, పరుసు మాల్యాద్రి, షేక్ షాహుల్ హమీద్ తదితరులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, అక్కిలగుంట మాల్యాద్రి, వేగూరు చిన్నపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగుల పాలిటి పెన్నిధి అంబేడ్కర్

వింజమూరు (ఉదయగిరి): బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితాంతం కృషి చేశారని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వింజమూరులోని బంగ్లా సెంటర్‌లో అంబేడ్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ 133వ జయంతి వేడుకల్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు మాశిలామణి, సర్పంచ్ సుజన, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఆర్.శ్రీనివాసులురెడ్డి, పల్లాల కొండారెడ్డి, ఎం.విజయకుమార్‌రెడ్డి, జూపల్లి రాజారావు, టి.కాలేషా, అంకినపల్లి నారసింహారెడ్డి, డేగా వంశీ, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అంబేడ్కర్

ఆత్మకూరు: పేద బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, కౌన్సిలర్లు తిరుపతమ్మ, మహబూబ్‌బాషా, పెంచలయ్య, ఎం రాజశేఖర్, పార్టీ నాయకులు ఐవీ రమణారెడ్డి, కొండా స్వరూపరాణి, ఎస్సీ నాయకుడు కొండా వెంకటేశ్వర్లు, తోడేటి మణి, కొప్పోలు వెంకటేశ్వర్లు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



వింజమూరులో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి



వెన్నవాడలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వల్లభనేని రాజేంద్ర, తదితరులు

పేదల పక్షపాతి ప్రభుత్వం

ఆత్మకూరురూరల్: అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం ద్వారా అర్హులైన ప్రతి పేదవారు వైఎస్సార్‌సీపీపై అత్యంత అభిమానం చూపుతున్నారని నాయకులు అన్నారు. మండలంలోని వెన్నవాడ, బట్టేపాడు గ్రామాల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు మద్దతుగా ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బట్టేపాడులో డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్, వెన్నవాడలో జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జగన్నాథం లక్ష్మమ్మ, బొలిగర్ల వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సభ్యులు ప్రమీల, సొసైటీ అధ్యక్షుడు సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు దిశించర్ల ప్రసాద్, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, ధనాల రమేష్‌నాయుడు, పర్వతరెడ్డి బలరామిరెడ్డి, రేవూరు విజయ నరసింహారెడ్డి, చంద్రా హజరత్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



అప్పారావుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్, తదితరులు

రెచ్చగొట్టే వ్యాఖ్యలతోనే సీఎంపై దాడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, చిత్రంలో రాజమోహన్‌రెడ్డి, ఆనం అరుణమ్మ తదితరులు

- ప్రతి గ్రామానికి ప్రత్యేక మేనిఫెస్టో
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- అనంతసాగరంలో ఆత్మీయ సమావేశం

సోమశిల : చంద్రబాబు, ఆయనతో జత కట్టిన సినీనటుడు సభల్లో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వల్లే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి జరిగిందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. అనంతసాగరంలో ఆదివారం మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్‌పై దాడి జరిగిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు తాము ప్రత్యేకంగా తమ నాయకుల ద్వారా గ్రామ ప్రజల ద్వారా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో ఏం అవసరమో అవన్ని గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి గ్రామానికి ఒక మేనిఫెస్టోను రూపొందించామన్నారు. గడిచిన కాలంలో గ్రామానికి ఏం చేశామో భవిష్యత్తులో ఏం చేయబోతున్నామో ఆయా గ్రామాల్లో ప్రకటించడం కూడా జరిగిందన్నారు. అనంతసాగరం మండలానికి రూ.160 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరించడం వంటి వాటిని చేస్తున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి : రాజమోహన్‌రెడ్డి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడికి పాల్పడ్డారని, చేసిన వారిని, ప్రోత్సహించిన వారిపై పోలీసులు, ఎన్నికల సంఘం తప్పనిసరిగా చర్యలు చేపట్టాలని నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజానాయకుడు వంగవీటి మోహన్‌రంగా విజయవాడ నడిబొడ్డులో దీక్ష చేస్తున్నప్పుడు కూడా చంద్రబాబునాయుడు చంపించారన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన ఘటనను రాష్ట్ర ప్రజలు జిల్లా ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, జెడ్పీటీసీ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు జెడ్పీటీసీ సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, అనంతసాగరం ఎంపీపీ పెయ్యాల సంపూర్ణమ్మ, చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, రాపూరు సుందరరామిరెడ్డి, నాయకులు సద్దా రవీంద్రారెడ్డి, బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ శోభ తదితరులు పాల్గొన్నారు.